



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు 12


## శిథిలావస్థలో ఓవర్‌హెడ్ ట్యాంక్

**కోట, మేజర్‌న్యూస్**
కోట గ్రామ పంచాయతీ శ్యామసుందర పురంలో రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ అడుగుభాగం శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడుతున్నాయి. ఈ ట్యాంకు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉండడంతో పిల్లలు తరచూ ఆడుకునే సమయంలో వాటర్ ట్యాంక్ కింద కూడా వెళ్తుంటారు పొరపాటున దురదృష్టవశాత్తు ఏమైనా జరుగుతుందేమో అని విద్యార్థులు వారి తల్లితండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. పాతికేళ్ల క్రిందట ఈ మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం జరిగింది. ట్యాంక్ అడుగు భాగంతో పాటు పిల్లర్స్ కూడా దెబ్బతిన్నాయి. పిల్లర్లు తరచూ పెచ్చులు ఊడుతూ లోపల ఉండే ఇనుప కమ్మీలు కనిపిస్తుండ డంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

## క్రికెటర్ శ్రీచరణికి టీటీడీ చైర్మన్ సత్కారం



**తిరుమల, మేజర్‌న్యూస్:**
శ్రీవారి దర్శానంతరం క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడుని మర్యాదపూర్వ కంగా కలిసిన శ్రీచరణి శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన చైర్మన్ బీ.ఆర్.నా యుడు శ్రీవారి ఆశీస్సుల తో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని శ్రీచరణిని ఆశీర్వ దించిన చైర్మన్.బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కూడా శ్రీచరణి ని శాలువాతో సత్కరించి అభినందించారు.

## టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** పూణేకు చెందిన పినాకిల్ మొబిలిటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.74.24 లక్షల విలువైన విద్యుత్ బస్సును శనివారం టీటీడీకి విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదుట బస్సు తాళాలను డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ట్రాన్స్ పోర్ట్ డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.





## విద్యార్థి దశ కీలకం

### ఘనంగా మెడ్ జేఈఈ కళాశాల వార్షికోత్సవంలో తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని లక్ష సాధన కోసం కృషి చేయాలని, ఇందులో విద్యార్థి దిశ కీలకమని టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్వి డిఫెన్స్ అకాడమీ అధ్వర్యంలో మెడ్ జేఈఈ స్కూల్, జూనియర్ కాలేజ్ ఎవాల్వ్ 2కే25 వార్షికోత్సవం కళాశాల ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థి దశ నుండే

మిగతా 5లో..

### రాళ్ళబూదుగూరు పోలీస్‌స్టేషన్‌లో

## ఎస్పీ తుషార్‌డూడి ఆకస్మిక తనిఖీలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ను శనివారం చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖిలో బాగంగా పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిశర ప్రాంతాలు, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో

మిగతా 5లో..



## రేణిగుంట విమానాశ్రయంలో సీజేఐకి వీడ్కోలు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ వీడ్కోలు పలికిన తిరుపతి జిల్లా కలెక్టర్.ఎస్. వెంకటేశ్వర్ తిరుపతి పర్యటనను ముగించుకుని శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఢిల్లీకి తిరుగుప్రయాణం అయ్యారు.వీరితో పాటు అధికారులు, న్యాయవర్గ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రేపటి నుంచి డిగ్రీస్పాట్ అడ్మిషన్లకు

## దరఖాస్తులు

### ఎట్టకేలకు అనుమతిచ్చిన ఉన్నత విద్యామండలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు ఉన్నత విద్యామండలి ఎట్టకేలకు అను మతి నిచ్చింది. ఈ మేరకు శని వారం అన్ని కళాశాలలకు ఆదే శాలు జారీ చేసింది. సోమవారం నుంచి ఈనెల 20వ తేదీవరకు డిగ్రీ కళాశాలల్లో మిగిలి ఉన్న సీట్లకు మేనేజ్మెంట్ కోటా కేట గిరీ–బి కింద స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపింది. దీంతో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్పీడ బ్ల్యూ, ఎస్వీ ఆర్ట్స్, ఏజిఎస్ కళా శాలలతో పాటు ఎయిడెడ్, ప్రైవే టు కళాశాలలో

మిగతా 2లో..

### రేపటి నుంచి డిగ్రీస్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

సీటు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులకు మరో అవకాశం దక్కనుంది. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు ఓఏఎంఎస్ వెబ్సైట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్ల ధరఖాస్తులను ఈనెల 24 నుంచి 26వరకు పరిశీలించి, 27వ తేదీన మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించనున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి ఓఏఎంఎస్ పోర్టల్ 28వ తేదీతో మూతపడనుంది.

### పరిశుభ్రతతో పర్యావరణ పరిరక్షణ

**తడ, మేజర్‌న్యూస్:** మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని చైతన్య భారతి కళాసేవ సంఘం కళాజాత బృందం పేర్కొన్నది ప్రభుత్వం ఆదేశాల మేరకు సదరు సమస్త గ్రామ గ్రామన పారిశుధ్యం ప్లాస్టిక్ నిషేధం పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలపై కళాజాత నాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలు పారిశుద్ధ్యం వంటి విషయాలపై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయప్రద, పంచాయతీ కార్యదర్శులు కళా గాబ్రియల్, మస్తాన్ మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపుకు గుడువు పెంపు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ ఎగ్జామినేషన్ కు సంబంధించి పరీక్షల ఫీజును అపరాధరుసుముతో చెల్లించేందుకు ఈనెల 25వ తేదీ వరకు పొడిగిస్తూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికీ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు, ఆయా కళాశాల ద్వారా రూ. 2వేల అపరాధ రుసుముతో 25లోపు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. కళాశాల యాజమాన్యాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫీజు చెల్లించని విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు.

## ఆదివాసుల ఉన్నతే బిజెపి లక్ష్యం..

– బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్



**తిరుపతి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుడు ఆదివాసి నాయకుడు గిరిజనులలో స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని రగిలించి బ్రిటిష్ వాళ్ళ మీద పోరాడిన యోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి శనివారం బిజెపి జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ వలసవాదానికి ఏర్పాటు వాదానికి సామ్రాజ్యవాదానికి భూస్వాముల యొక్క పెత్తనానికి తెల్ల దొరల రాజ్యా పెత్తనానికి తిరుగుబాటు జెండా ఎగరవేసి విల్లంబులు చేతబట్టి సాయుధ పోరాటానికి తెర తీసిన మహాయోధుడు శ్రీ బిర్సా ముండా. 1899లో ముండా ఉల్గులాన్ అనే ఒక సాయుధ పోరాట్టాన్ని ఎంచుకొని ఆనాటి ఆదివాసులు గిరిజన తెగలకు చెందిన మహిళ యోధులను కూడా తయారుచేసి బ్రిటిష్ వారి స్థావరాలను భూస్వాముల ఇళ్లను దగ్ధం చేసి బూడిద చేసిన మహాయోధుడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అనుషా రామకృష్ణ, నరేంద్ర రెడ్డి, మల్లకుప్పం శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్ బాబు, జిల్లా కార్యదర్శి హరినాథ్ రెడ్డి , జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు శనివారం ఎమ్మెల్యే కార్యాలయం లో కునేపల్లి ఏఐడ డబ్ల్యు గ్రామానికి చెందిన కళ్యాణ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పూర్తిస్థాయి ఖర్చులను బాధితుల కు అందించడం జరుగుతుందన్నారు ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యం తో ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, జెడి జగన్ రాయల్, రూపు రాయల్, కోరా హరి ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం, సురేంద్ర నాయుడు, రావిళ్ల గిరిబాబు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి దశలోనే లంగ్ క్యాన్సర్‌ను తరిమికొడదాం




**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** లంగ్ క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించి పూర్తిగా నిర్మూలించవచ్చునని ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నివా రణ నిపుణులు, దేశ విదేశాల నుంచి వచ్చిన డాక్టర్ల బృందం స్పష్టం చేశారు. టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ కు చెందిన శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ ఆధ్వర్యంలో తిరుపతి గ్రాండ్ బ్రిడ్జ్ హోటల్ శనివారం ఎన్ఏఎల్సిసిఓఎన్ 2025 ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లగ్ క్యాన్సర్ యొక్క 16 వార్షికోత్సవ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశ విదేశాల నుంచి క్యాన్సర్ నివారణ వ్యాధి నిధులు డాక్టర్ల బృందం డాక్టర్ కైలాష్ శర్మ, కుమార్, డాక్టర్ ఆర్ వి కుమార్, డాక్టర్ దిగంబర్ బెహరా, డాక్టర్ దివ్య కోస్ల, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ లక్ష్మీ సంధ్య, డాక్టర్ ప్రశాంత్ పెనుమాడు, పలువురు నిపుణులు హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి దశలోని అవగాహన ద్వారా క్యాన్సర్ను పూర్తిస్థాయిలో నివారించవచ్చునన్నారు. ప్రధానంగా సిగరెట్లు తాగవద్దని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. క్యాన్సర్ను అవగాహన ద్వారా మొదటి, రెండవ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో క్యాన్సర్ని నివారించవచ్చునన్నారు. మూడు నాలుగు దశల్లో క్యాన్సర్ వ్యాధి సంక్రమించి ఉంటే ప్రస్తుత ఆధునిక పద్ధతులు ద్వారా క్యాన్సర్ని పూర్తిస్థాయిలో నివారించలేకపోయిన జీవితాంతం మెడిసిన్స్ సర్జరీ, కీమో,రేడియో తెరఫీ నా ద్వారా మెడిసిన్స్ను అందించి వారి జీవిత కాలాన్ని పొడిగించవచ్చునన్నారు. మొత్తం మీద క్యాన్సర్ అనేది మొదటి దశలోని అవగాహనతోనే పూర్తిస్థాయిలో నివారించవచ్చునని డాక్టర్ల బృందం సూచించారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి పలువురు నిపుణుల డాక్టర్ల బృందం, టిటిడికి చెందిన తిరుపతి క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ల బృందం ఫ్యాకల్టీలు, హాస్పిటల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ఎస్సై



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె. నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, నాయుడు పేట డిఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు సూచనలు మేరకు మండలంలోని చెంబే డు క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో 13 కేసులు బుక్ చేసి 1లక్ష 30 వెల రూపాయలు జరిమాన విధించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని మండలంలోని తల్లి తండ్రులకు ఎస్సై కె.నాగరాజు విజ్ఞప్తి చేశారు.మైనర్లు వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం తాగి గ్రామంలో అలజడి సృష్టించే వారి పైన చర్యలు తీసుకుంటామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడవడం అంటే ప్రాణాలతో చెలగాటం అడటమే అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్సు పత్రాలు వెంట ఉంచుకోవా లన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ఉంచుకోవలన్నారు.పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించి పోలీసులకు సహకరించాలన్నారు.

### ఎర్రచందనం దొంగలను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ సిబ్బంది



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలోని పాత పాపవినాశనం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను కొట్టి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను తిరుమల అటవీశాఖ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. శనివారం శేషాచలం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడకు చేరుకున్న అటవీ సిబ్బంది ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు .వీరు తమిళనాడులోని సేలం జిల్లాలోని యార్నార్డుకు చెందిన రమేష్ ,అశోకగా గుర్తించారు వారి వద్ద నుంచి నాలుగు ఎర్రచందనం దొంగలను ఎర్రచందనం కోసేందుకు తీసుకువచ్చిన బ్లేడ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని తిరుపతిలోని ప్రభుత్వ అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

### తాగునీటి ట్యాంకు నిర్మాణానికి రూ. 6.74 కోట్లు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి కాలనీ ప్రజల తాగునీటి సమస్య తీర్చేందుకు నూతన నీటి ట్యాంకు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రూ. 6.74 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చెప్పారు.ఇందులో భాగంగా శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అమరావతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పికేయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ వీ.జి ప్రతాప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ జిమ్ దాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా

బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొళ్లా



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారతీయ గిరిజన అటవీ జాతుల స్వాతంత్ర యోధుడు బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమం శనివారం చిత్తూరు నగరం లోని గిరిజన సంక్షేమ అధికారి మూర్తి ఆధ్వర్యంలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు విద్యావేత్త చిట్టి బాబు కొళ్లా, నగర మేయర్ అముద పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రలో బిర్సా ముండా ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచి పోయాడని 22 సంవత్సరాల వయసులోనే బ్రిటిషర్లపై పోరాటం చేశాడని, గిరిజనుల వ్యవసాయ భూములపై బ్రిటీష్ వారు విధించిన పన్ను మాఫీ కోసం ఉద్యమాలు చేశాడని, బ్రిటిష్ వలసవాదం పై తిరుగుబాటు చేసిన యోధునిగా గుర్తించి వారి చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఉంచారని, బిర్సా ముండా జ్ఞాపకార్థం రాంచి విమానాశ్రయానికి అయన పేరు పెట్టడం జరిగిందని, నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుతూనే ఉందని, ఆదివాసి మహిళా స్వశక్తికరణ యోజన , ఏకలవ్య పాఠశాల లు, గిరిజన యువతకు స్పోర్ట్స్ సెంటర్, ప్రధానమంత్రి జన జాతీయ వికాస్, ప్రధానమంత్రి వన బంధు కళ్యాణ్ యోజన లాంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం గిరిజనా భివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ఆదినారాయణ, చంద్రన్, ఉదయ్, షంషే ర్, రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి , దళిత నాయ కులు మునస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని శనివారం మండలంలోని తల్వాయిపాడు పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి మల్లి తిరుమల రావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశను దేశంలోనే అత్యంత పరిశు భ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇకపై ప్రతి నెలా మూడవ శనివా రాన్ని స్వచ్ఛ దివస్‌గా జరుపు కోవాలన్నారు. స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నూకర్స్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎంఆర్ పల్లి కూడాలి లోని లక్కీ బాల్స్ అండ్ బాయ్స్ స్నూకర్ అధ్యక్షులు గాలి రాజేష్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్నూకర్స్ టోర్న మెంట్‌ను శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్యఅ తిథిగా హాజరై శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి నగరం లో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ ఎంతో ఆనందకరమని, యువ క్రీడాకారులకు మరింత ఉత్తేజం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన రాజేష్ చౌదరి, వారి బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్రీడాకారులతో శాప్ చైర్మన్ స్నూకర్స్ ను ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్‌డీవో శశిధర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ సందీప్, విష్ణు, పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు హేమంత్ రాయల్, చినేపల్లి కిరణ్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పుస్తక ప్రదర్శన ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా స్థానిక అన్నమయ్య సర్కిల్‌లోని గ్రేడ్- 1 గ్రంథాలయంలో శనివారం అర్బన్ తహశీల్దార్ వి సురేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై గ్రంథాల అధికారి జె.శివ ప్రసాద్ తో కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి నేస్తం లాంటిది, ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానం అని తెలిపారు. గ్రంథాలయం ఒక విజ్ఞాన ఘని లాంటిది, నేటి తరం, నిరుద్యోగ యువతి యువకులు, విద్యార్థిని విద్యార్థులు, విశ్రాంతి ఉద్యోగులు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్ వి శివశంకర్ రెడ్డి, ఇంగ్లీష్ ఫైనల్ డాక్టర్ పి గోపాల్, భాగ్యం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలం పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని తడ ఎస్సై కె కొండప్ప నాయుడు హెచ్చరించారు. గత కొద్ది రోజులుగా వాహ నాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. కేసులు నమోదు చేసిన వారిలో 9 మందిని సూళ్లూరుపేట న్యాయస్థా నంలో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం రూ.90వేలను న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదే తరహాలో వాహనాలు తనిఖీలను ముమ్మరం చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారి ఆగడాలను అరికడతామని ఎస్సై అన్నారు.

## పొదుపు సభ్యులకు కోళ్ల పంపిణీ

**తడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని 50 మంది పొదుపు సంఘాల సభ్యులకు బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ చేతుల మీదుగా కోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలివి రఘు రెడ్డి ఎంపీడీవో శేఖర్ నాయక్ ఏపీఎం రాజారెడ్డి టిడిపి నేత కొలవి సెల్వం, పొదుపు సంఘాల మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురజాల తనయుడు 'లడ్డు' జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు తనయుడు నితీష్ అలియాస్ లడ్డు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆధ్వర్యంలో బెంగళూరు నగరంలోని శాసనసభ్యులు అతిథి గృహంలో శనివారం భారీ కేక్ కట్ చేసి, పూల మాల వేసి నితీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా శ్రీ స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండి... పేద ప్రజలకు సహాయసహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రఘు, శామ్, సురేష్, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, పిఏ గవాస్కర్, కుమార్, తులసి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల దొంగలు ముఠాలో ముగ్గురు అరెస్ట్

- రూ.7 లక్షల విలువ గల నగలు నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు
- పోలీసులకు క్యాష్ రివార్డులు
- వివరాలను మీడియా సమావేశంలో వివరించిన డి.ఎస్.పి ప్రసాద్





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి, రెక్కీ నిర్వ హించి రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడే అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టు రట్టు చేశారు. చంద్రగిరిలో వరుస దొంగతనాలతో సవాల్ విసిరిన దొంగలు ముఠాను పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను చంద్రగిరి పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేశారు. వీరి నుంచి ఏడు లక్షల రూపాయలు విలువైన 110 గ్రాముల వెండి, 50 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ ప్రసాద్ చోరీల గురించి వివరాలను వివరించారు. రంగంపేట వాహన తనిఖీల్లో ఉన్న పోలీసులకు చూసి పరారైన వారిని పోలీసులు వెంటపడి అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారణ జరిపారు. అరెస్టు చేసిన వారిలో ధర్మవరం కు చెందిన రామాంజనేయులు, తిరుపతికి చెందిన సత్యసారధి, చాట్ల నరేంద్రలను అదుపులోకి తీసుకుని విచారించారు. తిరుపతి రూరల్ ముత్యాల రెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ లో ఒక చోరీకి సంబంధించి, చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రాంతాల్లో 8 చోరిలకు పాల్పడినట్లు గుర్తించారు. వారి నుంచి 50 గ్రాముల బంగారం, 1100 గ్రాముల వెండి, బైక్ , రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను రిమాండ్ కు తరలించారు. దొంగలను అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన సిఐ సురేష్ కుమార్, మహిళా ఎస్ ఐ అనిత ఇతర సిబ్బందిని డి.ఎస్. సిబ్బందిని అభినందించారు. క్యాష్ రివార్డులను అందజేశారు. ఈ మీడియా సమావేశంలో అరెస్ట్ చేసిన దొంగలను ముసుగు వేసి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ కుమార్, ఎస్సై అనిత, రవీంద్ర, మురళీమోహన్, పిమంజుల, సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుపతిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు తన తనయుడు ఆరణి జగన్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, సవిత ఇతర అధికారులతో కలసి వివిధ స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. శనివారం సీఎం చంద్రబాబు నాయు డును కలిసి సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వం అంచనాకు మించి సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయం సాధించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనాయకులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల కృషి వల్లే రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు పోటీ పడ్డాయని ఆయన చెప్పారు. కేవలం సర్వీస్ సెక్టార్ పైనే ఆధారపడ్డ తిరుపతిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని సీఎం ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరగా సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## గిరిజనులకు అందుబాటులో ఆధార్ సేవలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:**



ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు అందుబా టులో ఆధార్ కేంద్రాన్ని తెదేపా చిట్టమూరు మం డల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు శనివా రం ప్రారంభించారు. స్థానిక తాహశిల్దార్ నరేష్,ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, స్థానిక అధికారులు చిట్టమూరు సచివాలయంలో గిరిజనులకు ఆధార్ సేవలు అందుబాటులో ఉండేలా కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్షేమ పథకాలన్నింటికీ ఆధార్ తప్పనిసరి నేపథ్యంలో ఆధార్ కార్డు లేక నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనులకు ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఆధార్ కార్డు అవస రమైన వారు జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్) లేకపోయినా స్థానిక తాహశిల్దార్ సంప్రదించి ఆధార్ కార్డు పొందవచ్చని కూడా ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ఆధార్ కార్డులతో పాటు, ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, బయోమెట్రిక్ తదితర ఆధార్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య, తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వెదనపర్తి గోపాల్ రెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, మునిబాబు నాయుడు, వామానరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఛాయా మార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**



మండలంలోని రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రుతంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వంతో రూ.360 కోట్ల ఎంఓయు చేసుకున్న జబ్బాల శ్రీనివాసులు





**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పార్టనర్షిప్ సమ్మిట్ - 2025 సదస్సులు శుక్ర, శని వారాలు రెండు రోజులపాటు జరుగుతున్న విషయం విధితమే. ఈ మేరకు రెండవ రోజు శనివారం కురుబ కులానికి చెందిన జబ్బాల శ్రీనివాసులు తన కుమారుడు సాయితో కలిసి సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో 360 కోట్ల వ్యయంతో పెట్టబోతున్నటువంటి ఇథనాల్ పరిశ్రమకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ తో ఎంఓయు చేసుకోవడం జరిగిందని జబ్బాల శ్రీనివాసులు తెలిపారు.

## లా సెట్ రెండవ విడత ప్రవేశాలకు నోటిఫికేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏపీ లా, పీజీఎల్‌సెట్ 2025 అడ్మిషన్లు రెండో విడత ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కన్వీనర్ ప్రో.సీతా కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత అడ్మిషన్లకు సంబంధించి 16 తేదీ నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియజేశారు. అర్హత ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు https://lawcet-sche.aptonline.inను సందర్శించాలని ఆమె సూచించారు.

# సామాజిక శుభ్రతతోనే ఆరోగ్యం

**పరిశుభ్రతపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి**

**32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి పరిశుభ్రతపై వ్యక్తిగత అవగాహన కలిగి ఉండడంతో పాటు, సామాజిక శుభ్రత పాటించడం ద్వారానే రోగాలను అరికట్టి ఆరోగ్యవంతమైన జీవనం సాగించగలమని తెలుగుదేశం పార్టీ 32వ డివిజన్ పార్టీ అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి పేర్కొన్నారు. "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో 32వ డివిజన్‌లో గల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వ్యక్తిగత సామాజిక శుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని చిత్తూరు అభివృద్ధి ప్రదాత, డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ నేతత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో సాదన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో హేమావతి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, సామాజిక శుభ్రతపై అవగాహన కల్పించారు. యుక్తవయసు బాలికలు రుతుక్రమం సమయంలో తీసుకోవలసిన శుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. చిత్తూరు నియోజకవర్గ శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చరిత్రలో ఎన్నడు జరిగినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తూరు నియోజక వర్గంలో జరుగుతోందన్నారు. చిన్న సమస్య ఉన్న ఆ సమస్యను తక్షణం పరిష్కరించే విధంగా శాసనసభ్యులు చూస్తున్నారని ఆయన చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నియోజక వర్గ ప్రజలందరూ వెన్నంటి ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఆది నుండి ప్రజల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురు కాకూడదని అందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఆయన భావించి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గ పరిధిలోనే కాకుండా నియోజకవర్గ మొత్తం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలుఆవిష్కరించి, విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అపరిశుభ్రత కారణంగా జరిగే అనర్థాలపై బహిరంగ మూత్ర విసర్జన వల్ల కలిగే నష్టాలను, విద్యార్థిని విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వాట్ అడ్మిన్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ జాకీర్, మేస్త్రి దేవేంద్ర, ఉపాధ్యాయులు, నగర పాలక అధికారులు, వార్డు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కమల్ బాయ్ కమల్ భాష, ఆనంద్‌నాయుడు, ఢిల్లీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.




# వరద బాధితులకు శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన చైర్మన్ కొట్టేసాయి పరామర్శింపు

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కుట్టేసాయి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి శివనాథపురంలో ఉన్న అమ్మ ఆశ్రమం అధినేత



భూలక్ష్మి, ఆమె సోదరి రాధమ్మ బాధితులకు శనివారం మధ్యాహ్నం దుస్తులు, వంట సామాగ్రిని సుమారు 500 కుటుంబాలకు దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పలువురు మహిళలు వారితో మాట్లాడుతూ గ్యాస్ స్టవ్లు చిన్నవి వంట చేసుకు నేందుకు ఇస్తే బాగుంటుందని పలువురు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వారితో మాట్లాడుతూ సహకారం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని కూడా ఆ భగవంతుని ఆశీస్సులతో ఆరోగ్యాలను కాపాడుకోవాలని అని తెలిపారు. చెరువు వరద నీటి ఉద్ధతికి కొట్టుకుపోయిన రోజులలో శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్ల దేవస్థానం తరపున సదుపాయాలను పంపిణీ చేయడం జరిగిందని భోజనం అందరికీ బాగా అందిందా లేదా అని కూడా ఆయన వారిని అడగ్గా బ్రహ్మాండంగా మాకు అందించడం జరిగిందని అక్కడికి విచ్చేసిన వారంతా తెలిపారు. మీకు ఆమె హృదయంతో ఇస్తున్న ఈ బహుమతులను అమ్మ ఆశ్రమం భూదేవికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞత భావాలు తెలుపుతున్నామని చెప్పారు వీరివెంట జిల్లా కార్యదర్శి, రిటైర్డ్ తహసీల్దారు చంద్రశేఖర్ పలువురు దాతలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విజేతలకు కలెక్టర్ అభినందనలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ విభాగం నుంచి పాల్గొని పథకాలు సాధించిన విజేతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అభినందించారు. ఈనెల ఏడో తేదీ నుంచి మూడు రోజులు పాటు అనంతపురం వేదికగా ఏడవ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఇందులో జిల్లా రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్లు సురేంద్ర, జయరాజ్ క్యారమ్స్‌లో ప్రథమ స్థానం పుత్తూరు తహసీల్దార్ కార్యాలయం టైపిస్ట్ మ్యూజికల్ చైర్స్ నందు ద్వితీయ స్థానం సాధించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లారెవెన్యూ అధికారి జి.నరసింహులు పథకాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఏపీరెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్ కలెక్టర్‌కు స్పోర్ట్స్‌కిట్లు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గోపినాథ్ రెడ్డి, జిల్లా కోశాధికారి రూప్ చాంద్, క్రీడా సాంస్కృతిక సెక్రటరీ దిలీప్, కలెక్టరేట్ శాఖ ప్రెసిడెంట్ భాస్కర్ పాల్గొన్నారు.



# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్... నాలుగు దుంగలు స్వాధీనం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతిసర్కిల్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈరోజు ఉదయం తమకు అందిన రహస్య సమాచారం మేరకు పాప వినాశనం బీట్ అధికారి బెస్ట్ క్యాంప్ సిబ్బంది కలిసి ఉదయం 10 గంటల నుండి పాత పాతవి నాశనం నందు తనిఖీ చేస్తుండగా 12 గంటల సమయంలో శబ్దం రావడం గమనించామన్నారు. శబ్దం వచ్చిన ప్రదేశానికి వెళ్లి చూడగా అక్కడ ముగ్గురు వ్యక్తులను గుర్తించాము. వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ఇద్దరు దొరికారు ఒకరు పారిపోయారన్నారు. ఆ ఇద్దరినీ తమ ఆధీనంలోకి తీసుకొని నాలుగు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి బరువు 87కేజీలు ఉంటుందన్నారు. పట్టుబడిన వ్యక్తులు తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన అశోక్, రమేష్‌లుగా గుర్తించామన్నారు. వారిపై అక్రమ నరికివేతగా కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. దొరికిన నాలుగుదుంగల విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందన్నారు. తనిఖీలో తిరుమల డిఆర్.యం ఎం.స్వప్న కుమారి, పాపవినాశనం బీట్ ఎఫ్బిఓ అఖిల్, మావిళ్ళ మంద బేస్ క్యాంపు వాచర్లు పాల్గొన్నారు.



# కోచింగ్ సెంటర్ల పేరుతో దోపిడి

**అలెన్ అకాడమీ వద్ద ఎన్ఎస్ఈయూఐ నిరసన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రైవేటు కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు జేఈఈ, నీట్ కోచింగ్ల పేరుతో విద్యార్థులను దోచుకుంటున్నాయని ఎన్ఎస్ఈయూఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివబాలాజీ, కుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎయిర్ బైపాస్ రోడ్డులోని అలెన్ అకాడమి వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు నీట్ సీటు గ్యారంటీ, జేఈఈలో విజయం తథ్యం అంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మభ్యపెట్టడంతో పాటు ప్రైవేటు జూనియర్ కళాశాలలతో చేతులు కలిపి కోచింగ్ పేరుతో లక్షలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా అలెన్ అకాడమీ, గాయిత్రి కళాశాలతో చేతులు కలిపి నీట్, జేఈఈ కోచింగ్ పేరుతో కళాశాల ఫీజలు కాకుండా అధనంగా లక్షలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై పలు మార్లు ఆర్ఐఓ కు నివేధించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత మూడు రోజుల నుంచి ప్రైవేటు కోచింగ్ సెంటర్లు అలెన్ సంస్థలపై ఆర్ఐఓకు విన్నవించేందుకు కార్యాలయానికి వెళ్లినా ఆయన అందుబాటులో లేకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపక్, గౌతమ్, గణేష్, వాసు, నవీన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వర్ణ ఆంధ్రా.. స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలను నాటిన ఎమ్మెల్యే**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మండలస్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వర్ణ ఆంధ్రా... స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్రా... స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం అన్నివర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. దానిలో భాగంగా చంద్రగిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో స్వర్ణ ఆంధ్రా... స్వచ్ఛ ఆంధ్రాకార్యక్రమం మండలస్థాయి అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణచర్యలు భాగంగా ప్రతి పంచాయతీలోని ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని పిలుపు నిచ్చారు. తడిపొడి చెత్తంతా కలిపి ఒకే దాంట్లో వేస్తే వాటిని విడదీయడానికి చాలా ఇబ్బంది అవుతుందని, ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలవడానికి సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయన్నారు. దీంతో తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందన్నారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు



కోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. దోమల వల్ల మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్, కలరా వంటి రోగాలు ప్రబలుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల ఆవరణంలో అధికారులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమం ముగిసిన తరువాత విద్యార్థినుల కోరికమేరకు ఎమ్మెల్యే ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోని సమస్యలు ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లిన ప్రిన్సిపాల్, ఎంఈఓలు. కళాశాల ప్రాంగణంలోని బాలికల బీసీ హాస్టల్ శిధిలావస్థకు చేరుకున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి హాస్టల్ వార్డెన్ తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో కలసి బిల్డింగ్‌ను ఎమ్మెల్యే నాని పరిశీలించారు. ఈ సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిస్కారదిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాళ్ళబూదుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తుషార్‌డూడి ఆకస్మిక తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్ రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలిని తెలిపారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్‌మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్‌పిసి తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు పాతగ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్స్‌ను, కేసు డైరీ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం రాళ్ళ బూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి ద్వారా పర్యవేక్షణ, శాంతిపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టు పనితీరును వివరించారు. ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాధ్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యవంతంగా జీవిద్దాం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శనివారం. ఎస్ఆర్. పురం మండల కార్యాలయం పరిధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు కార్యాలయం పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న చెత్తను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్వచ్ఛభారత్ కార్మికులతో చెత్తను తోశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు కొద్దిసేపు సమావేశం నిర్వహించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు మండలంలో ఇంటి స్థలాలకు భూ సమస్యలకు సంబంధించింది అర్జీలను స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్రన్, మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, పాలసముద్రం మండల అధ్యక్షుడు తాళ్లూరి శివ, సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి రాజశేఖర్ నాయుడు బాలాజీ నాయుడు భాస్కర్ నాయుడు మాజీ సర్పంచ్ కుప్పయ్య నియోజకవర్గఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, సురేష్, మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా, తాసిల్దార్ లోకనాథపిళ్ళై, ఎంపీడీవో వనజ, ఏపీవో లలిత ఏపిఎం రోజా పశువైద్యాధికారి శ్రీవిద్య వ్యవసాయాధికారి కుసుమ, సర్వేర్ సురేష్, ఆర్ ఐ మహేష్ వీఆర్వో చంద్రబాబు లోకనాథం దొరస్వామి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





# విద్యార్థి దశ కీలకం

(మొదటిపేజీ తరువాయి)


విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిత కోసం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తూ, గూగుల్ డేటా సెంటర్ వంటి అంతర్జాతీయ సంస్థలు, మరోన్నో సాఫ్టవేర్ కంపెనీలను ఆంధ్రప్రదేశ్ లో నెలకొల్పుతున్నారని తెలియజేశారు.ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తను ఈ స్థాయికి చేరుకున్న అని తెలిపారు, మీకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నామీ వెంట నేను ఉండి నడిపిస్తా అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల కేరింతలు మధ్య సందడిగా జరిగింది. కళాశాల యాజమాన్యం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎస్వి డిఫెన్స్ అకాడమీ చైర్మన్ శేషారెడ్డి, డైరెక్టర్ సందీప్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం... విద్యార్థి మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం ముంగిలిపట్టు గ్రామ సమీపంలో లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం అల్లుకూరి పల్లి దళిత వాడికి చెందిన లక్ష్మీపతి వేము కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఈ క్రమంలో శనివారం కళాశాలకు వెళ్లి తిరుపతిలోని తన బాబాయి ఇంటికి వస్తున్న మార్గమధ్యంలో ముంగిలిపట్టు వద్ద జాతీయ రహదారిపై నిలబడి ఉన్న లారీ ఉన్నట్లు ఉండి రోడ్డుపైకి రావడంతో వేగంగా వస్తున్న లక్ష్మీపతి లారీని ఢీకొన్నాడు. అయితే లారీ పట్టించుకోకుండా వెళ్లిపోయింది. లక్ష్మీపతికి తీవ్ర గాయాలు కావడంతో రక్తపు మడుగులో పడ్డాడు. గిలగిలా కొట్టుకుంటూ ప్రాణాలను వదిలేశారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి లక్ష్మీపతి డ్రైవింగ్ లైసెన్స్ చూసి వారి బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# టీటీడీ చైర్మన్‌ను కలసిన కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానముల చైర్మన్ బీయర్ నాయుడు ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్ శనివారం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టిటిడి చైర్మన్‌ను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు దేవ్ రాయల్ శాలువతో ఘనంగా సత్కరించారు. తోట వాసుదేవ్ రాయల్ డైరెక్టర్‌గా పదిమందికి ఉపయోగపడేలా మంచి పనులు చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని చైర్మన్ బిఆర్.నాయుడు ఆకాంక్షించారు. వాసుదేవ్ రాయల్‌తో పాటు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు కూడా టీటీడీ చైర్మన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం : జిల్లా రెవెన్యూ అధికారి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగులకు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగులను వాడాలన్నారు. తోపుడుబండ్ల వ్యాపారులు మొదలు పెద్దపెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన-జూట్ బ్యాగులు, స్టీల్‌వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యమన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగాస్వచ్ఛ ఆంధ్రప్రతిజ్ఞ కలెక్టరేట్ నందు అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## ఎల్ఆర్ పేట సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని ఎల్ఆర్ పేట పంచాయతీ నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీ బీసీ కాలనీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కాలనీ ఏర్పాటు చేసినప్పుడు నుంచి రోడ్డు సౌకర్యం లేకుండా చాలా ఇబ్బందిగా పడుతున్నారని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ యుగంధర్ పొన్న వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలిపారు.కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి గ్రామ సమస్యను తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మండల ఐటీడీపి ప్రధాన కార్యదర్శిగా గోనుగూరు పవన్ కుమార్



కుప్పం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గోనుగూరుకు చెందిన పవన్ కుమార్‌ను మండల ఐటీడీపి ప్రధాన కార్యదర్శిగా పార్టీ నియమించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసిస్టులతో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపిఐఐసీ డైరెక్టర్ ప్రేమకుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ లకు పవన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కుప్పం మండల నాయకులు అందరి సహకారంతో కుప్పం మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శిగా గోనుగూరు గ్రామ వాసి టీడీపీ యువ నాయకులు వి.పవన్ కుమార్ కి అవకాశం కల్పించడం పట్ల స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## గిరిజనులు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



వాకాడు, మేజర్‌న్యూస్:మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో డోమిసిలే ద్వారా గిరిజనులకు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆధార్ సెంటర్ వద్ద తహసీల్దార్ సయుద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్‌లు సంయుక్తంగా సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధు రెడ్డి మాట్లాడుతూ తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్‌లు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు, మండలంలోని తూపిలి పాలెం, తానాకట్ట పలు గ్రామాలలో నివాసం ఉండే స్థలము లేని వారిని గుర్తించి శాశ్వత నివాసం ఉన్న వారిని డొమోసిలిన్ ద్వారా ఆధార్ వచ్చేలా చేసిన అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు, ఆధార్ వచ్చిన వెంటనే రేషన్ కార్డు కూడా మంజూరు చేయాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ. లు ఆనంద్ బాబు, నసీం అలీ, ఏపీవో విజయ, సీసీ సరోజనమ్మ, వీఆర్వో శ్రీనివాసులు, నెల్సన్, ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధి రష్మీన్ తదితరులు ఉన్నారు.

## బాలికల విద్యతోనే దేశానికి వెలుగు



రామచంద్రపురం, మేజర్ న్యూస్: బాలికల విద్య తోనే దేశానికి వెలుగులు నింపవచ్చని ఏపీ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి డైరెక్టర్ చిన్న బాబు అన్నారు శనివారం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు గిరిజన విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ రమేష్ నాథ్ లింగుంట్ల సౌజన్యంతో విద్యార్థులకు సైకిళ్లు అందించామన్నారు దాతలు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఉదార స్వభావంతో సహాయ సహకారాలు అందించాలన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారిచే క్రీడా పరికరాల పంపిణీ



తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా నక్కల కాలనీని దత్తత తీసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో నక్కల కాలనీ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.20 వేలు విలువైన క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్. కుమార్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరి శ కర్ కలిసి పరికరాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఐటిసెల్ ఇంచార్జ్ ధనంజయ నాయుడు, ఏపీఓ డా. సుధాకర్, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డా. దేవరాజులు పాల్గొన్నారు.

## యూరియా పట్ల ఆందోళన వద్దు : కిలారి



పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు యూరియా పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తల్వాయిపాడు గ్రా మానికి చెందిన నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి అన్నారు. మండలంలోని తల్వాయి పాడు గ్రామ పంచాయతీ నందు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియాను అందిస్తున్నమన్నారు.పంచాయతీలో మొదటి విడుతా యూరియా ను సకాలంలో అందిస్తున్నామన్నారు.మొదటి విడుతలో పంచాయతీ లో ఎవరైన రైతులు తీసుకోలేని వాళ్ళు ఉంటే వెంటనే సచివాలయ సిబ్బంది ని సంప్రదించలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ రాహుల్,బాలయ్య, భాస్కర్, గంగాబత్తిన శ్రీనివాసులు, కన్నడి శ్రీనివాసులు, కర్పూరం వెంకటాచలపతి, కార్లపొడి చంద్రయ్య, మహేశ్వరయ్య పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరం

- ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్. మౌర్య




తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి నగర పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్రతి రోజూ స్నానం చేయడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి వ్యక్తిగత శుభ్రత తో ఆరోగ్యంగా జీవించగలమని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మూడవ శనివారం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఏపి గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ మెంబెర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ చంద్ర, అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ వారం స్కావెంజర్స్ కాలనిలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. స్కావెంజర్స్ కాలానితో పాటు అన్ని ప్రాంతాల్లో చెత్త కుప్పలు లేకుండా చూడడం, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం వంటివి నిర్వహిస్తామని తెలిపారు. ఆరు బయట మాలమూత్ర విసర్జన నిరోధించడం, స్కూల్లలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి రోజూ స్నానం చేయడం, రోగాల నియంత్రణకై చేతులు శుభ్రం చేసుకోవడం వంటి వాటిపై నగరపాలక సంస్థ సిబ్బంది అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్‌గా కోట సతీష్ యాదవ్ ప్రమాణస్వీకారం



చిల్లకూరు మేజర్‌న్యూస్: చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఆలయ చైర్మన్‌గా కోట సతీష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో కమిటీ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అభివృద్ధి,సంక్షేమం ఎన్.డి.ఏ తోనే సాధ్యమని పేర్కొన్నారు.బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తో పాటు అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన వివరించారు.చైర్మన్ పదవి ఇచ్చి ప్రోత్సహించిన పెద్దలందరికి సతీష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వ హణాధికారి గిరిక్రిష్ణ, తహసీల్దార్ శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, నాయకులు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి,ముచ్చ కాయల నందకుమార్, మూగ శంకరయ్య, మేఘనూరు వెంకట క్రిష్ణ య్య, ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి,మహిళా అధ్యక్షురాలు సుప్రజ, జానికిరామి రెడ్డి, మేకల కుమార్, ఇరగరాజు ఏడుకొండలు,శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ ఉడత శ్రీనివాసులు,ఉడత రాజయ్య, శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానం చైర్మన్ కందల అరుణ, కీరవాణి, ఆకుల మల్లికార్జున్, ఆకుల సుధీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎలమంచిలి ప్రవీణ్‌కు "సకలకళా వల్లభ"అవార్డు



తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: ఈనెల 18వ తేదీ మంగళవారం విజయవాడ,గాంధీనగర్ నందు గల శ్రీ వెలిదండ్ల హనుమంతురాయ గ్రంథాలయం నందు అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 25 వ వార్షికోత్సవ మహోత్సవం ( సిల్వర్ జూబ్లీ)సందర్భంగా ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహింపబడుచున్నది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని తిరుపతి నగర వాస్తవ్యులు ఎలమంచిలి ప్రవీణ్ బాల్యంలోనే తల్లిని పోగొట్టుకున్నా, 17 సంవత్సరాలకే తండ్రిని కోల్పోయినా అధైర్య పడకుండా కష్టపడి ఉన్నత చదువులు చదివి,సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా కెరియర్ ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ తనకు వచ్చే ఆదాయంలోనే కొంత భాగం సేవా కార్యక్రమాలకి వెచ్చిస్తూ,ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ఆధ్యాత్మిక,వ్యాపార రంగం వంటి తదితర రంగాలలో ఆయన అందించిన విశిష్ట సేవలను పురస్కరించుకొని సకల కళా వల్లభ అవార్డును అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వారు బహూకరించ నున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రముఖ న్యాయమూర్తి దేవ నరసింహారావు చేతులు మీదుగా ఈ పురస్కారాన్ని ఎలమంచిలి ప్రవీణ్ అందుకోనున్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



కోట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ "మల్లి ప్రమీల" చేతుల మీదుగా యూరియా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్ సహకారంతో ఏఎంసి చైర్మన్ "మల్లి ప్రమీల రైతులకు యూరియా పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్సిడీ రేటుకు యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూరియాకు కార్డులు తప్పనిసరిగా ఉపయోగించి యూరియా బస్తాలు పొందవచ్చన్నారు.భూమి కలిగి వరి పంట సాగు చేసే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వము పారదర్శకంగా తగిన మోతాదులో యూరియా పంపిణీ చేయబడుతుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పలగాటి భాస్కర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పలగాటి శ్యామసుందర రెడ్డి, యారటపల్లి వసంత కుమార్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దార సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లి పోలయ్య, చిరంజీవి, మీజూరు చంద్ర ప్రకాష్, రైతులు, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పలమనేరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని పెద్దకాప్పల్లి గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో మొక్కలు నాటారు. పెనుగొలకల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.విద్యార్థుల చేత పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ నిర్వహించారు.



అనంతరం గౌరీనగర్ లో జరిగిన స్వామిత్వ గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం రాయలపేట, కమ్మపాలెం గ్రామ సచివాలయాలను డివిజ్ఞల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయపాలన పాటించాలని హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజి, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, సర్పంచు చంద్రమోహన్, స్థానిక నాయకులు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, నగేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు రెడ్డిశేఖర్, శశికళ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్ర పలమనేరు సంకల్పానికి కట్టుబడాలి

**-వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత అందరి బాధ్యత**
**-స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీని ప్రారంభించి పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పలమనేరు మేజర్ న్యూస్:** పరిశుభ్ర పలమనేరు సాధించే సంకల్పానికి నియోజకవర్గ ప్రజలందరూ కట్టుబడి ఉందామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వ్యక్తిగత , సామూహిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించటానికి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ సామూహిక పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వి.రమణారెడ్డి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు, కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, టీడీపీ నాయకులు %=దీజ% కుట్టి, ఖాజా, లోకేష్, చిన్ని, డిష్ రమేష్ , సుదర్శన్ బాలాజీ, భాస్కర్, , వెంకటరమణ, మహిళా నాయకులురాళ్లు ప్రమీల మ్మ, మురాదు లతో పాటు పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, సీతారామయ్య, నారాయణ తదితరులున్నారు.

## ప్రత్యేక అలంకరణలోవన వేణుగోపాల స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డి పల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శని వారం అభి షేకం పూజలుచేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంక రించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. కార్యనిర్వాహ కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## కాళహస్తి మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలి

**-ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శి యోగానంద్ డిమాండ్**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** అవినీతికి పాల్పడుతూ పేద ప్రజలను వేధిస్తున్న శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్ ను తక్షణం సస్పెండ్ చేయాలని ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శి యోగానంద్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ముందు బాధితులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు ఆర్యవైశ్య నాయకుడు జూలకంటి రాజేంద్రప్రసాద్, గౌండ్ల నాయకులు నిం్రద గోవిందరాజులు, శ్రీకాళహస్తి ప్రజలతో కలిసి యోగానంద్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వంలో లేని విధంగా శ్రీకాళహస్తికి కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్ పై పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.శ్రీకాళహస్తికి హైదరాబాద్లోని హైడ్రా తరహా ఏమైనా వచ్చిందా అని ప్రజలను నమ్మించే విధంగా కొత్త కొత్త చట్టాలను ఆయన రూపొందిస్తున్నాడని మండిపడ్డారు. తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి కమిషనర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుని అతడిని సస్పెండ్ చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు గౌండ్ల సంఘం నాయకులు రాయదుర్గం సంఘం వారి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థల యజమాని రాజేంద్ర ప్రసాద్, లీజ్ ఓనర్ ప్రశాంత్, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 19న జాబ్ మేళా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డిసి ఆధ్వర్యం లో నవంబర్ నెల 19 వ తేదిన బుధవారం కార్వేటినగరం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా లో 11 కంపెనీలవారు పాల్గొంటున్నారు అని తెలియజేశారు. కనీస విద్యార్హత – ఇంటర్, మరియు డిగ్రీ పాస్ /ఫె ఇ ల్ .18సం నుండి 35 సం వయస్సు మధ్య కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ అబ్దుల్ 8142509017 ను సంప్రదించాలని కోరారు.

## సిఎం.ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజిక వర్గ పరిధిలోని ఆరు మండలాకు సంబంధించిన 84 మంది లబ్ధిదారులకు 79 లక్షల 31 వేల 605 రూ విలువ గల చెక్కులను శనివారం సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ చేతుల మీదుగా చెక్కుల ను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసినా సరే వాటిని ఎదుర్కొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అటు అభివృద్ధి ఇటు సంక్షేమం చూస్తూ రాష్ట్రంలోని ప్రజల మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్రానికి పెట్టుబడుల దారుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా సూళ్లూరుపేట, నాయుడుపేట, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి కోసం శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని మీకు ఏ చిన్న సమస్య వచ్చిన మీరు నా దృష్టికి తీసుకు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు , అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## - ఎమ్మెల్యే పులివర్తి నాని





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తెలిపారు. అందులో భాగంగా శనివారం చంద్రగిరి వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం పెరటి కోళ్ల పెంపకం అనే పథకాన్ని అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ పథకంపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా పక్షి పాతి అని కొనియాడారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు వారికి చేతనందించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గంగయ్య, పార్టీ నాయకులు రమేష్ రెడ్డి శివకోటిరెడ్డి, గౌస్ బాషా, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక శోభ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుచానూరు, తిరుపతిలోని పలు వేదికలపై ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు.

ఇందులో భాగంగా తిరుచానూరు ఆస్థాన మండ పంలో ప్రతి రోజూ ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళధ్వని, ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులు లక్ష్మీ సహస్రనామ పారాయణం, ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులతో వేద పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తామృతం (ధార్మికోపన్యాసం), ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రముఖ కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమం జరుగనుంది.అనంతరం మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు హరికథ పారాయణం, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు అన్నమయ్య విన్నపాలు, సాయంత్రం 5:30 నుండి 6 గంటల వరకు అన్నమయ్య సంకీర్తనలను గానం చేయనున్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు, రామచంద్ర పుష్కరిణి వద్ద సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు, తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు ప్రముఖ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తి, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు, అదేవిధంగా శ్రీ పద్మావతి అమ్మవారి వాహన సేవలలో టీటీడీ అన్ని హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుండి 206 కళాబృందాలు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

## పరమహంస యోగానంద విద్యాలయంలో వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** స్థానిక పర మహంస యోగానంద విద్యాలయం నందు వార్షిక క్రీడా దినోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈఓ చంద్రమ్మ సి అర్ పి మునెప్ప విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్‌లి వైస్ ప్రిన్సిపల్ శ్రీ పార్థీవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడల యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యతలి గుర్తిస్తూ క్రీడల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.క్రీడలకు, చదువుకులి సమ ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప సిబిఎస్ఇ పాఠశాల ఇది అని అతిథులు కొని యాడారు. జాతీయస్థాయి క్రీడలకు సహితం ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు ఎన్నిక కావాలని దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని తమ ప్రసంగం ద్వారా తెలిపారు. కార్యక్రమంలో వ్యాయా మ ఉపాధ్యాయులు ఆదినారాయణ, యశోధ, విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, విద్యాలయకు సంబంధించిన ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత అందరి బాధ్యత



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యాలయం లో జరిగిన వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ ఎంపీడీవో చంద్రమౌళి చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించటానికి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ సామూహిక పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది హరిత రాయబారులు పాల్గొన్నారు.

## అప్పుడు బాబాయ్ వివేక.. ఇప్పుడు సతీష్‌కుమార్‌కు వైసిపి గొడ్డలి పోటు

**-జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సొంత బాబాయి వివేకానంద రెడ్డి,ప్రస్తుతం టీటీడీ పూర్వపు ఏవీఎస్ఓ సతీష్ కుమార్ లకు ఒకే చోట గాయాలు ఉన్నాయని, ఇది వైసీపీ గొడ్డలి పోటని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అభిప్రాయపడ్డారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హత్యలు జరిగిన ప్రదేశాలు మాత్రమే మారాయని, హత్య జరిగిన విధానం మాత్రం రెండు ఒకటేనని అన్నారు. పరకామణి దర్యాప్తు విచారణ చివరి దశకు చేరుకున్న సందర్భంగా ఇప్పుడు అతను హత్యకు గురికావడం బాధాకరమన్నారు.సిఐడి అధికారుల వేధింపులతోనే సతీష్ కుమార్ బలవన్మరణానికి గురువుగాడని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పాడు అంటే..విచారణ జరుగుతున్న సమయంలో ఆయనేమైనా అక్కడ ఉన్నాడా అని ప్రశ్నించారు.న్యాయవాది లక్ష్మణరావు బెదిరించాడని కరుణాకర్ రెడ్డి కి ఎవరు చెప్పారన్నారు.కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డికి సతీష్ కుమార్ టచ్ లో ఉన్నారు. భారీ సుపారి ఇచ్చి అతనిని చంపేశారని అన్నారు.సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి కంటే పెద్ద వ్యక్తి ఈ హత్యకు కుట్ర చేసినట్టు తెలుస్తోందని, అధికారం లేకున్నా హత్యలు ఎలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వైసిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే ఈ గొడ్డలి బ్యాచ్ బయటకు వస్తోందని ఎద్దేవా చేశారు. వాస్తవాలు ఇక దాచిన ని తాను చెప్పేసానని సతీష్ కుమార్ చెప్పడంతోనే అతన్ని చంపినట్లు ఉందన్నారు.ఈ కేసులో కీలక వ్యక్తులు ఇద్దరేనని,అందులో ఫిర్యాదుదారుడు చనిపోయాడు.ఈ కేసు ఎంతవరకు ముందుకు సాగుతుందో అర్థం కావడం లేదన్నారు.ఈ కేసులో బల్లు రవికుమార్ అయితే స్విచ్ సతీష్ కుమార్ అని,ఇప్పుడైనా రవికుమార్ కు పోలీసు భద్రత కల్పించాలని కోరారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ..కరుణాకర్ రెడ్డి ఎప్పుడు డాక్టర్ అయ్యాడో తెలియడం లేదని,పోస్ట్ మార్టం రిపోర్టులు సైతం డాక్టర్ల కంటే ఆయనే ముందు చెబుతున్నారని చలోక్తులు విసిరారు.

# వ్యక్తిగత, సామాజిక శుభ్రతతోనే ఆరోగ్యం -మేయర్ ఎస్.అముద

### ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతన మూత్రశాలలు ప్రారంభం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారానే రోగాలను అరికట్టి, ఆరోగ్యవంతమైన జీవనం సాగించగలమని మేయర్ ఎస్. అముద చెప్పారు. "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో 7వవార్డులో కేశవరెడ్డి పాఠశాల లో వ్యక్తిగత సామాజిక శుభ్రతపై అవగాహన కార్యక్రమం, చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన మూత్రశాలలు ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ పి.నరసింహప్రసాద్, ఎంహెచ్వో డా.పి.లోకేష్ పాల్గొన్నారు. కేశవరెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆరోగ్య సిబ్బంది వ్యక్తిగత శుభ్రత, సామాజిక శుభ్రతపై అవగాహన కల్పించారు. యుక్త వయసు బాలికలు రుతుక్రమ సమయంలో తీసుకోవలసిన శుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించి, విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం సామాజిక శుభ్రత అంశంలో భాగంగా బహిరంగ మూత్ర విసర్జన నియంత్రించడంలో భాగంగా చిత్తూరు ఆర్టీసీ బస్టాండు వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూత్రశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ మూత్ర విసర్జన వల్ల కలిగే నష్టాలను, వ్యక్తిగత, సామాజిక శుభ్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులచేచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో 2వ డిపో మేనేజర్ రూపశ్రీ, కేశవరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ ముకాబ్, ఉపాధ్యాయులు, నగర పాలక అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు. "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నగరపాలక సంస్థలోని అన్ని వార్డుల్లో నిర్వహించారు. పాఠశాలలు, జన సమర్థ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.






# అనపగుంట గ్రామంలో కోటి సంతకాల సేకరణ

**తడ, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనలతో సూళ్లూరు పేట వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సలహా మేరకు తడమండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కెలివి ఆర్ముగం సూచనల మేరకు తడకండ్రిగలోని అనపగుంట గ్రామంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తడ రాజకుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం యొక్క పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తు ప్రజలకు వివరించారు వైస్సార్సీపి నాయకులు. ఈ కార్యక్రమంలో తడ మండల వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేష్ రెడ్డి, తడ మండల క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు తుమ్మ శశికుమార్, తడ మండల ఆర్టిఐ అధ్యక్షులు పి.జేడిరాజు, జిల్లా వైస్సార్సీపి ట్రేడ్‌యూనియన్ సభ్యులు పాల మహేశ్వర్, తడకండ్రిగ ఉపసర్పంచ్ అఫ్రిద్, తడ మండల సోషల్ మీడియా అధ్యక్షులు పాల దిలీప్ కుమార్, వైస్సార్సీపి సీనియర్ నాయకులు మునస్వామి రెడ్డి, తొండ సుబ్బారావు, షణ్ముగం, వినోద్, గిరీష్, హేమంత్, ప్రవీణ్, మదన్, వైయస్సార్సీపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌ను సన్మానించిన సింగంశెట్టి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యులు సింగంశెట్టి సుబ్బరామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం తిరుపతిలోని జనసేన పార్టీ కార్యాలయంలో సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నేత పోకల జనార్దన్, వి.గంగయ్యలు డాక్టర్ హరి ప్రసాద్ ను శాలువతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలనివారు ఆకాంక్షించారు.



# వరదబాధిత విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్య బృందం దాతృత్వం

### డాక్టర్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాద రక్షలు పంపిణీ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కేవీబి.పురం మండలం కళత్తూరు గ్రామం, హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం పాదరక్షలు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకుంది. శనివారం పిచ్చాటూరు పీ హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ధనుష్, మిత్రుల ఆధ్వర్యంలో వైద్య బృందం కళత్తూరు గ్రామం, హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని 150 మంది విద్యార్థులకు పాద రక్షలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ ధనుష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత పౌరులని.. వారు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ధనంజయులు, సీహెచ్ఓ శివయ్య, పిచ్చాటూరు వైద్య బృందం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పాల్గొన్నారు.



# రూ.10 కోట్లతో సెంట్రల్ పార్క్ అభివృద్ధి అభివృద్ధి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణ నడిబొడ్డులోని జమీందారుపార్కు అభివృద్ధికి శనివారం పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు విచ్చేశారు.వారి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి పార్కు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ స్వర్ణకుప్పం సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం పట్టణ నడిబొడ్డులోని శ్రీ రాజావారి పార్కు అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ నిధులను వెచ్చించి పార్కును ఆధునీకరించనున్నట్లు తెలిపారు. పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, అమరావతి అభివృద్ధికి ప్రణాళికలు రచించిన సుర్భాన సంస్థ వారి ప్రణాళిక ప్రకారం పార్కు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆధునిక పార్కు నందు నడక మార్గాలు, హరితావరణం, ప్రత్యేక పిల్లల ఆట స్థలం, ప్రజలకు సౌకర్యవంతమైన, విలాసవంతమైన కూర్చునే స్థలం, విద్యుత్ దీపాల అలంకరణలు వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, లైన్స్ క్లబ్ జోనల్ అధ్యక్షులు మహేష్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య నర్సింగరావు అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించి పరిశుభ్రత– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శనివారం వామనరావు భవన్ ప్రాంతంలో పరిసరాలను శుభ్రంగా చేశారు. విసి మాట్లాడుతూ మరుగు ప్రదేశంలో నడక మార్గంలో కాళ్లకు అడ్డంగా వున్న పిచ్చి మొక్కలను తొలగించడం వల్ల పాములు, తేళ్ళు లాంటి విషపురుగుల గమనాన్ని సులభంగా గుర్తించవచ్చున్నారు. ఇటీవల క్యాంపస్ లో చిరుత సంచారానికి వ్యర్థ ఆహారపదార్థాలు, వాటికోసం వచ్చే కుక్కల కారణమని, కావున విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి, ఎన్.యస్.యస్. యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం, వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా రోగాలు చేరవని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ అన్నారు. ఈ మేరకు మూడవ శనివారం కళాశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, హాస్టల్లో పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ -1 అధికారిణి డాక్టర్.కృష్ణవేణి మాట్లాడుతూ మొక్కల పెంపకంపై విద్యార్థినులు శ్రద్ధ వహించాలన్నారు. ఎన్.ఎస్.ఎస్–2 అధికారిణి డాక్టర్.దివ్యవాణి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటం వలన శారీరక పుష్టి కలుగుతుందన్నారు. అనంతరం విద్యాగులుచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్ డాక్టర్లు. వసుధ, సునీత, విజయ, కస్తూరి, అన్నమ్మ, జయశ్రీ, పద్మావతి, వరప్రసూన, కుముదిని, రాధిక, ధనలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ముగిసిన భక్త కనకదాసు విగ్రహా మండల పూజలు

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** స్థానిక ఆర్టిసి బస్ స్టేషన్ సమీపంలోని పూర్ణకుంభం సర్కిల్ దగ్గర గత నెల 5వ తేదీ కురబ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ దాస శ్రేష్ట శ్రీ భక్త కనకదాసు విగ్ర గగహ ప్రతిష్ట జరిగింది.ఆ రోజు నుంచి మండలం రోజులు (41 రోజులు) పాటు జిల్లా కురు వ కురువ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు నారికేల కర్పూర హారతులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆఖరి రోజు శనివారం కురబలస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కురువ,కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు మంగిరి రెడ్డప్ప మాట్లాడుతూ..భక్త కనకదాస విగ్రహాన్ని తిరుపతి నందు ప్రతిష్టించడానికి గత మూడేళ్లుగా అలుపెరగని పోరాటం చేశామని, ఎట్టకేలకు అక్టోబర్ 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో,కురబకుల ఆడపడుచు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సహాయ సహకారాలతో విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఆనందంగా ఉందన్నారు.తమ సంఘం ఏ రాష్ట్ర సంఘంతోనూ ముడిపడి లేదని స్వయం ప్రతిపత్తి గల సంఘం అన్నారు.అదేవిధంగా తమకు కులంలోని ఏ ఒక్కరితో బేధాభిప్రాయాలు లేవని,తమ సంఘంతో కలిసి పని చేయడానికి ఎవరు వచ్చినా సంతోషంగా ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు.




## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పనపాకంలో 2 వేల సంతకాలు సేకరణ..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణకు గ్రామాల్లో భారీ స్పందన లభిస్తోంది. అందులో భాగంగానే చంద్రగిరి మండలం పన పాకం పంచాయతీలో చేపట్టిన సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛం దంగా వచ్చి సంతకాలు చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువత ముందుకు వచ్చి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చారు. పనపాకంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు భారీ స్పందన రావడంతో పక్క గ్రామాల ప్రజలు కూడా తమ వ్యతిరేకతను తెలియపరచడానికి ముందుకు వస్తున్నారు. ప్రజా ఉద్యమంలో సంతకాలు పూర్తి చేసిన ప్రతులను రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అందజేశారు. పనపాకం లో కోటిసంతకాలు ఉధ్యమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారిలో కసా గోపాల్,అమాస నాగేశ్వరరావు, చెంగల్ పండు ,శేషాద్రి, సుదర్శన్, శివనాధం, సురేష్,హిమగిరి, రాము, సుబ్రమణ్యం,లు ఉన్నారు.వీరందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి చేతులు మీదుగా హర్షిత్‌రెడ్డికి స్థానిక నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ బొజ్జా వెంకటరత్నం,పార్టీ నేతలు అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు, కోటీశ్వర్ రెడ్డి,బొజ్జా ఆనంద, అమాస పవన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో స్వచ్ఛంద్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీ, పలు కార్యక్రమాలు

**వాకాడు, మేజర్ న్యూస్ :** వాకాడులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సాయి ప్రసాద్, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. శనివారం మండల కేంద్రమైన వాకాడు అశోక పిల్లర్ సెంటర్ సమీపం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పార్టీ టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును అన్ని



వర్గాల వారు ఆచరించాలన్నారు, శుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రత ముఖ్యంగా ఉండాలని సూచించారు, వ్యర్థ పదార్థాల ను రోడ్డుకి ఇరువైపులా తొలగించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. వాకాడులోని ప్రైమరీ పాఠశాలను ఎంపీడీవో, తహసిల్దార్ తోపాటు టిడిపి మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి సందర్శించారు, పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని వారు తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం ప్రభుత్వ నిబంధనల మేరకు పెడుతున్నారా లేదా అన్న విషయం పిల్లలు ద్వారా అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలోని ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మించిన మరుగుదొడ్లను వారు పరిశీలించారు, మరుగుదొడ్డులోనే విద్యార్థిని విద్యార్థులు వాడుకునే విధంగా ఉపాధ్యాయులకు అధికారులు సూచించారు, అనంతరం పాఠశాల ఆవరణంలోని అధికారులు నాయకులు కలిసి మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఎం ఈ ఓ లు ఆనంద్ బాబు, నసీం అలీ, సిసి సరోజనమ్మ వివిధ శాఖల అధికారులు తదితరులు వున్నారు.

## నేడు కామ్రేడ్ కాలేషా సంతాప సభ



**గూడూరు మేజర్‌న్యూస్:** సీపీఐ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ షేక్ కాలేషా సంతాప సభ రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం గూడూరు కాస్మోపాలిటన్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేషా మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. 16న ఆదివారం కాస్మోపాలిటన్ క్లబ్ లో నిర్వహించే సంతాప సభకు అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, మైనారిటీలు, దళిత బీసీ సంఘాల నాయకులు హాజరై నివాళులు అర్పించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీవీఆర్. కుమార్ మాట్లాడుతూ 45 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ బడుగు బలహీన, పీడిత వర్గాల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. కాలేషా సంతాప సభకు భారీగా తరలివచ్చి నివాళులు అర్పించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె నారాయణ, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వై. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణిని కలిసిన సన్నారెడ్డి

**చిట్టమూరు మేజర్ న్యూస్:** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సీపీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి





శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.గూడూరులో నిర్వహించిన కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో మర్యాదపూర్వకంగా మంత్రి కాకాణిని కలిసి,శాలువాలతో సన్మానించి,సత్కరించారు.ఆయనతో పాటు అష్విన్ రెడ్డి,సంపత్ రెడ్డి,హరీష్ రెడ్డిలు ఉన్నారు.

## ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్, అన్ని విభాగాల ఆధ్వర్యంలో "స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో వారికి వ్యక్తిగత పరిశుభ్రత, సమాజపరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన, మూత్ర విసర్జన నివారణ, సమాజ ఆరోగ్యానికి మంచి పారిశుద్ధ్య పద్ధతులు, వాష్ పై ఓరియంటేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి.లలిత కుమారి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు, పరిశోధక విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మోహన్‌నాయుడుకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోహన్ నాయుడును రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకుని వచ్చిన ఆయనను కలేరోడ్డుపల్లి లోని ఇంటికి వెళ్లి పరామర్శించారు.



అనంతరం వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో మోహన్ నాయుడును హర్షిత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడించగా మోహిత్‌రెడ్డి కూడా ఆరోగ్యం కుదుట పడేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. అత్యవసరంగా ఏ అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలన్నారు. మోహన్ నాయుడును పరామర్శించిన వారిలో ఎంపీటీసీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి బొజ్జా వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, అగరాల దేవారెడ్డి, వెంగళ్రాయులు, కోటిరెడ్డి, ఆనంద, నాగరాజా, రమేష్,ఆమాస పవన్, భార్గవ్, వున్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి 220 కెవి విద్యుత్ కేంద్రంలో 100 ఎంవీఏ నుంచి 160 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంచే పనులు జరుగుతున్నాయని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కే. శ్రీనివాసన్ తెలిపారు. ఈ నెల 13 నుంచి డిశెంబరు 27 వరకు 220కేవి ఏపీ ట్రాన్స్కో నగరి విద్యుత్ ఉపకేంద్రంలో 100 ఎంవీఏ నుంచి 160 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంచే పనులు చేపడుతున్నారు. దీనితో విద్యుత్ ఉప కేంద్రం సామర్థ్యం 300 ఎంవీఏ నుంచి 360 ఎంవీఏ కి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అత్య వసర పరిస్థితుల్లో నగరి, నాగలాపురం, పుత్తూరు, కొత్తపల్లి మిట్ట, వడ్డిరాపల్లం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ విష యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## దయానంద్ పవర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్‌రావు డ్రైవర్ తమ్ముడు దయానంద్ రావు ఆకస్మిక మృతి చెందారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫరీద్, గౌరా,ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మున్నారాయల్, శంకర్, చిరు నాగేశ్వరరావు, జాన్సేన, జిలానీ,ఫిరోజ్, బాబాజీ, గాలి రవినాయుడు, మణి, జయకృష్ణ, సాదిక్ పాల్గొన్నారు.



## నేడే కార్తీక వన భోజనాలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పరిరక్షణ సమితి, పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ సంయుక్తంగా ఆదివారం రోజు గంగవరం మండలం మామడుగు గ్రామం గజారామం ఫారెస్ట్ నర్సరీ నందు 7వ కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.ఎల్.నరసింహులు, ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు తెలిపారు.పాల్గొనేవారి సౌకర్యం కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉసిరి వనంలో వనభోజనంతో పాటు మహిళలు, పిల్లల కోసం ఆటలపోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ కార్యదర్శి నారాయణ, ఎన్జీఓ కార్యదర్శి జయమ్మ పాల్గొన్నారు.

## గంగవరం విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అండర్-17 బాస్కెట్‌బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి జడ్పీహెచ్ఎస్ గంగవరంకు చెందిన విద్యార్థులు ఎం.మోహన్, ఎస్ ఆయిషా, రాఘవి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎంపిక అవ్వడం జరిగింది. వీరు ఈ నెల 21,22,23 తేదీలలో ఏలూరు జిల్లా నూజివీడులో జరుగు రాష్ట్రస్థాయి అండర్-17 బాస్కెట్‌బాల్ టోర్నమెంట్లో పాల్గొనబోతున్నారు. వీరిని ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



## వైయస్సార్ పార్టీ నేత అయ్యప్ప స్వాములకు అన్నదానం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలోని కాటివర్తి పంచాయతీ మల్లి గుంట గ్రామంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం చుట్టుపక్కల గ్రామాలు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు, ముందుగా అయ్యప్ప స్వాములకు కుటుంబ సభ్యులతో స్వాము లకు పాద పూజ, అనంతరం స్వాముల భజనలు చేసి, అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాములు మాట్లాడుతూ మాకు భిక్ష ఏర్పాటు చేసినందుకు, మీ కుటుంబం స్వామి వారి ఆశీస్సులతో చల్లగా ఉండాలని, స్వాములు దీవించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోగి ల నాగేంద్ర, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగిరిలో బీజేపీ సంబరాలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో చంద్రగిరి పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటముని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి ఫలాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంతో బీహార్ ప్రజలు ఎన్డీఏ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించారని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా మోదీ పరిపాలన దేశంలో వెలిగిపోతుం దని, ఐదుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని ఆయన తెలిపారు. దేశంలో అత్యధిక రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో ఉందని, బీజేపీని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో మరో 20సంవత్సరాలు మోదీ పరిపాలన కొనసాగడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. భారతీయులు ప్రతి ఒక్కరూ ఆలోచించి దేశాన్ని ఎవరు అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేయాలని, అభివృద్ధిలో బీజేపీ అగ్రస్థాయిలో ఉందని బీజేపీ నాదరించి దేశాభి వృద్ధికి సహకరించాలన్నారు. బీహార్‌లో ఎన్డీఏ విజయం సాధించ డం రాష్ట్ర అభివృద్ధికి సోపానమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాకేమాను మునిరాజా, నాయకులు సుబ్రమణ్యం యాదవ్, జమ్ముల లక్ష్మమ్మ, సునీల్‌కుమార్ యాదవ్, శశికుమార్, ఇందుశేఖర్, సంగీతం దొరస్వామి, పుష్పలత, చంద్రకళ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యం, పారదర్శకతను మెరుగు పరచాలనే లక్ష్యంతో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ శ్రీ కొట్టే సాయిప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్న ప్రసాదం క్యాంటీన్ ప్రాంతం, భద్రత సిబ్బంది విధులు, క్యూ లైన్ వ్యవస్థతో పాటు ఫోన్-బ్యాగ్ భద్రపరచే కౌంటర్లు వంటి కీలక ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవలి కాలం లో ఫోన్ - బ్యాగ్ భద్ర పరచే కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో చైర్మన్ అక్కడికే వెళ్లి వివరాలను సేకరించారు. భక్తులతో నేరుగా మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఎదురవుతున్నాయో తెలుసుకున్నారు. నిఘా కేంద్రాలు కూడా పరిశీలన ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను చైర్మన్ తనిఖీ చేశారు. భద్రత, క్రమశిక్షణ, క్యూ లైన్ నియంత్రణ, దళారులు దూరదును అరికట్టడంలో ఈ నిఘా కేంద్రాలు పాత్రను సమీక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. అధిక రుసుములు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయం పరిసరాల్లో పారదర్శకత, భక్తుల భద్రత, సౌకర్యం, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ పేర్కొన్నారు.

## పుస్తక ప్రదర్శన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. గ్రంథాల అధికారి హేమ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు ఈ విజ్ఞాన భాండాగారాలను విద్యార్థులు ఉపయోగించుకోవలసినదిగా విద్యార్థులకు పిలుపునిచ్చా రు. ఈ ప్రదర్శనలో జనరల్‌నాలెడ్జ్, నిఘంటువులు, పురాణాలు, ఇతి హాసాలు ,చిన్న పిల్లలకు నీతి కథలు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పురప్రజలు పుస్తకాలను చూశారు.






## యూరియా పంపిణీ చేసిన తెలుగుదేశం నేత

**పర్చూరు, మేజర్‌న్యూస్:** మండలం బండారుపల్లి మన్నసముద్రం గ్రామాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూరియాను ఎకరాకు మూడు బస్తాలు వంతెన యూరియా కార్డులను అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ బూత్ కమిటీ కన్వీనర్ శంకర్ రెడ్డి పార్టీ నాయకులు నారాయణ స్వామి వెంకటేష్ రెడ్డి ధనంజయ రెడ్డి సుబ్బరామిరెడ్డి హరి మురళి తిరుపాలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**కేసుల్లో చిక్కుకొని భవిష్యత్ పాడుచేసుకోకండి**
**ఇంజనీరింగ్ విద్యార్థులకు వీసి హితవు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జీవితం, భవిష్యత్‌పై సరైన అవగాహన లేక ర్యాగింగ్, వంటి చెడు సంస్కృతి వైపు విద్యార్థులు ఆలోచిస్తున్నారని, ర్యాగింగ్ చట్టాలు ఎంతో కఠినంగా వున్నాయని, కేసుల్లో చిక్కుకొని భవిష్యత్ పాడుచేసుకోవద్దని హితవు వీసి నర్సింగారావు హితవు పలికారు. ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేకతపై శనివారం శ్రీనివాస ఆడిటోరియంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికి ఉపకులపతి ఆచార్య నర్సింగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లా లని ఆకాంక్షిస్తూ చదివిస్తే దాని పక్కనపెట్టి చెడు వ్యసనాల వైపు మొగ్గుచూపుడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు తమ ఆలోచన విధానం మార్చుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో రైతు సంఘాలు ఏర్పాటు చేయాలి..

**ఏఎంసి చైర్మన్ జి.ఎం.రాజు**






**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో ప్రతి గ్రామంలోనూ రైతు సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయం పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ప్రభుత్వం నుండి రైతులకు అందుతున్నటువంటి సబ్సిడీలు గురించి వివరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు మండలంలోని స్త్రీ శక్తి భవనంలో వ్యవసాయ శాఖ మరియు వెలుగు సంఘాల సీసీలు సంఘమిత్రాలు తో సమావేశాన్ని ఏర్పాటు చేసి గుడిపల్లి మండలంలో ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయంపై ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలని ఎక్కడా కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను వారికి సక్రమంగా అదేవిధంగా చూసే బాధ్యత మనందరిపై ఉందనీ కాబట్టి ప్రతి ఒక్కరు గ్రామంలో పర్యటించి ప్రభుత్వ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సోమవారం లోపల రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు వెల్లడించారు. అదేవిధంగా మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో అధిక రాబడిని గడించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. మన మండలం ప్రతి పంటకు అనుకూలమైన వాతావరణమని కాబట్టి కేవలం ఒకటి రెండు పంటలకే పరిమితం కాకుండా కొత్త రకమైన పంటలను ఏ విధంగా పండించాలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను ప్రభుత్వ అధికారులు చేపట్టాలన్నారు. అతి తొందరలో మన మండలంలో అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టబోతున్నాయని కాబట్టి ఇక్కడే ఉపాధి అవకాశాలను కల్పించుకొని మండలంలో ప్రతి ఒక్కరు వారి సొంత భూమిలో వ్యవసాయానికి కూడా పెద్దపీట వేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు హేమంబర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతిలో గిరిజన సంఘం నేత ఎం.సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ గిరిజన సంఘం నాయకులు బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర న మ ర యె ా ధ ు డ ు గిరిజనుల ముద్దుబిడ్డ బిర్సా ముండ 150 వ జయంతి శుభ సందర్భంగా ఈరోజు తిరుపతి గిరిజన భవన్ లో 150వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము, డిసి మెంబర్లు జయప్రదం చేయడం జరిగింది. సరస్వతమ్మ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల మడుగు కళావతి, గిరిజన అధికారులు గిరిజన నాయకులు పాల్గొని ఘనంగా జయప్రదం చేయడం జరిగింది.

## శ్రీ శుక బ్రహ్మ ఆశ్రమం మామిడి తోటలుపై పందులు దాడి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సువర్ణముఖి నది ఒడ్డున వెలసియున్న శ్రీ శుక బ్రహ్మ ఆశ్రమం మామిడి తోటలు, పంట పొలాలపై పందులు వందలు సంఖ్యలో దాడి చేస్తున్నాయని ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మామిడి చెట్లు మొదలల్లో లోడడం వల్ల వందలాది మొక్కలు చనిపోతున్నాయని వాపోతున్నారు. పంట పొలంలో కూడా పంటను నాశనం చేస్తు న్నాయని అన్నారు. ఈ పందులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని తెలి పారు. రాత్రి సమయంలో మనుషులు పెట్టి తరిమినా, పందులు వారిపై రగబడుతున్నాయనారు. ఆశ్రమ తోటలకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుంది అని అన్నారు. దేనిపై సంబధిత మున్సిపల్ అది. కారులు స్పందించి పందులను దూరంగా పంపే విధంగా చూడాలని కోరుతున్నారు. ఆశ్రమ పొలం కట్ట వద్ద లోతుగా ఇసుక ను త్రవేస్తున్నారని, అలా చేయడం పొలం గట్టు కోతకు గురి అవుతుందని అన్నారు. ఇసుకు వారిని ఇక్కడ తోవ్వవద్ద అని చెప్పినా, ఇది ప్రభు త్వం పనికి అని చెబుతున్నారని, పొలం గట్లు తోవ్వడం ఎంత వరకు సమంజసం అని ఆశ్రమం నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్‌ని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదు

**- జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైసిపి నాయకులు అటవీ రాజ్యాన్ని స్వంత ఆస్తిలా దోచుకున్న పెదిరెడ్డి రామచంద్ర రెడ్డికి, లిక్కర్ స్కామ్ లో జైలు శిక్ష అనుభవించిన మిథున్ రెడ్డికి, ప్రజలకు మంచి చేస్తున్న మా నాయకుడు పవన్ కళ్యాణ్ నీ విమర్శ చేసే హక్కు వీరికి లేదని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ అటవీ సంపదను దుర్వినియోగం చేస్తూ, గతంలో అధికార దాహంతో అడవుల్లో వ్యక్తిగత అనధికార భవనాలను నిర్మాణాలు చేసిన వారు,శ్రీ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం అవమానమని తెలిపారు. ఎన్నో భూ కబ్జాలు కేసుల్లో ఇరుక్కుపోయి, ఆధారాలు బయటపడతాయనే భయంతో ప్రభుత్వ కార్యాలయాలు తగలబెట్టిన చరిత్ర మీకు ఉందని గుర్తుచేశారు. ఈ మధ్య వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఖర్చుతో విలాసవంతమైన ప్రయాణాలు చేస్తున్నారని విమర్శించడం హాస్యాస్పదమని, తన శ్రమతో సంపాదించిన డబ్బుతో ప్రజలపై భారంగా కాకుండా తన సొంత ఖర్చుతో వ్యవహరించే నాయకుడు మా పవన్ కళ్యాణ్ నని వివరించారు. ప్రజలు కష్టాలు అర్థం చేసుకొని అభివృద్ధి కోసం కష్టపడే నాయకుడిని విమర్శించేందుకు అవినీతిలో మునిగిపోయిన వైసీపీ వారికి ఎలాంటి హక్కు లేదని అన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

**టీడీపీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు**



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీలో కనపర్తి మార్గం గ్రామాలు రైతులకు యూరియా సచివాలయంలో ఒక ఎకరాకు మొదటి విడత 3 బస్తాలు చొప్పున నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తిని యోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి సూచనలు మేరకు రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలి మురళీ నాయుడు మాట్లాడుతూ సచివాలయంలో కార్డులు పంపిణీ ఆన్లైన్లో నమోదు కార్యక్రమం ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన రైతులకు సౌకర్యం కల్పించాలని, కాలయాపన చేయకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని మురళి నాయుడు అగ్రికల్చర్ అధికారులను, సచివాలయ సిబ్బందిని కోరడం జరిగింది. వారు స్పందించి ఆన్లైన్ సమస్య ఉన్నందున ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు అంచలంచెలుగా యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకుంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు నాయుడు, వ ట్టికుండల మునిరత్నం నాయుడు, తెలుగు యువత నాయకులు మద్దినేని సురేష్ నాయుడు, అంకయ్య,రైతులు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఐఐటి ఓపెన్ స్కూల్ డేలో విద్యార్థులు ప్రతిభ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి ఐ ఐ టి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు నిర్వహించిన ఓపెన్ స్కూల్ డే ది స్కూల్ 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఐఐటి చే ఓరియెంటేషన్, లిటెక్ వర్క్ షాప్ విద్యార్థులకు భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి వివరించారు. ఐ ఐ టి ఓపెన్ స్కూల్ డే కార్యక్రమంలో 170 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానం పై నిర్వహించిన ఉపన్యాస పోటీ లో 9వ తరగతి ఎస్.కెతన్ ప్రథమ బహుమతి, 10 వతరగతి ఎం.రీతిక ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ది స్కూల్ కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఐ ఐ టి ఓపెన్ స్కూల్ డే నందు పాల్గొని సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పొందారని తెలిపారు. శాస్త్ర , సాంకేతిక రంగాల్లో తమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

# మంత్రి లోకేష్ స్పందన పట్ల విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హర్షం..

**-ఏపీఈసీఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** 27 వేల మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సానుకూలంగా విని తక్షణం స్పందించిన రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీరు పట్ల ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం) ద్వారా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తమ దీర్ఘకాల సమస్యలను పలుమార్లు వినిపిస్తున్నప్పటికీ అవి జిల్లా స్థాయిలోనే ఆగిపోతున్నాయని, రాష్ట్రస్థాయి వరకు వెళ్లక పనులు ముందుకు సాగడం లేదని వాపోయారు.తాజాగా తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని,కలెక్టర్ కార్యాలయం ద్వారా పంపిన విజ్ఞప్తులు అక్కడికక్కడే తిరుగుతూ రాష్ట్ర అధికారుల దృష్టికి వెళ్లకపోవడం కార్మికుల్లో నిరాశను కలిగించిందని బాధపడ్డారు.జిల్లాలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ ఈ సమస్యను తమ స్థాయిలో పరిష్కరించలేమని ఇది పూర్తిగా పాలసీ మేటర్ అని,పలుమార్లు తాము నివేదికలు ఇచ్చిన విషయం విధితమే. దీంతో కార్మికుల ప్రధాన డిమాండ్ అయిన "రెగ్యులరైజేషన్" అంశం చాలా కాలంగా పెండింగ్లో ఉందన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్టిపిపి ధర్మాలను కేంద్రం దగ్గర కార్మికులను మోసం చేశారని, తాము అధికారంలోకి రాగానే విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని యువకులం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విజయవాడలోని టిడిపి ప్రధాన కార్యాలయానికి అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేష్ ను కలిసి తమ సమస్యను చెప్పుకోవడం జరిగిందన్నారు.ఆయన తక్షణం స్పందించి సంబంధిత చీఫ్ సెక్రటరీ కి సూచనలు పంపి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించడం చూస్తుంటే విద్యుత్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల్లో కొత్త ఆశలు చిగురించాయన్నారు.మంత్రి పంపిన అధికారిక గ్రీవెన్స్ నెంబర్ కార్మికులలో భరోసా నింపిందని,దీంతో రెగ్యులరైజేషన్ ప్రక్రియ వేగవతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యుత్ రంగం అభివృద్ధి వెనుక 27 వేల మంది కార్మికుల శ్రమ ప్రమాదాలు త్యాగం ఉన్నాయన్నారు. అలాంటి విద్యుత్ కార్మికులకు న్యాయం జరుగుతుందని ఏపి ఇసి ఇఏ-జి 3045 నమ్ముతోందన్నారు. 27 వేల మంది కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల తరపున మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని సుధాకర్ అన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలి..

## డిఆర్ఓ కె.మోహన్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి బుధ, గురువారాల్లో హెచ్ఓడి ల తో కలసి మండల కార్యాలయాల క్షేత్ర స్థాయి పర్యటన చేయాలని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర అంశాల పై శనివారం జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులతో డిఆర్ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి వారం మండల ప్రత్యేక అధికారులు సందర్శించాల్సిన ఒక సంస్థ పాఠశాలలు, హాస్టళ్లు, సచివాలయం, డ్రైనేజీ వ్యవస్థ ను సందర్శించాలని తెలిపారు. ప్రతి మంగళవారం సందర్శించాల్సిన సంస్థను హెచ్ ఓ డి ల సమూహంలో పోస్ట్ చేస్తారన్నారు. ప్రతి వారం వారి సందర్శన సమయంలో మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి బుధవారం లేదా గురువారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పేర్కొన్న సంస్థను సందర్శించి, ప్రతి వారం గురువారం సాయంత్రం ముందు స్ప్రెడ్‌షీట్‌ను తయారుచేసి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని తెలిపారు. సందర్శన సమయంలో ఏవైనా లోపాలను గుర్తిస్తే, సంబంధిత మండల ప్రత్యేక అధికారి ప్రతిపాదనలను సంబంధిత జిల్లా ఎస్ సి సంక్షేమం సాధికారత అధికారి, జిల్లా బి సి సంక్షేమం సాధికారత అధికారి, ఎస్సీ ఆర్ డబ్ల్యు ఎస్ డిపిఓ వారికి పంపాలన్నారు. సంబంధిత హెచ్ ఓ డి స్ప్రెడ్‌షీట్ ప్రకారం ఆర్థిక సమస్యలు, ఆర్థికేతర సమస్యలను ఏకీకృతం చేసి, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ వారికి నివేదికను సమర్పించాలని తెలిపారు. మండల స్థాయి గ్రీవెన్స్ ల పరిష్కారం పై దృష్టి సారించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు ఖచ్చితమైన నాణ్యమైన పరిష్కారం చూపేలా చర్యలు చూపెట్టాలన్నారు.

## ఘనంగా కొత్తపల్లి మిట్టలో అయ్యప్ప భక్తుల శబరియాత్ర





**ఎస్ఆర్‌పురం, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్టలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు ఘనంగా అంబల పూజ కన్నులకు కట్టినట్టుగా భక్తులను ఆకట్టుకుంది . గతంలో ఎప్పుడూ లేనివిధంగా 142 మంది అయ్యప్ప స్వాములు గురుస్వాములైన రవి, మణికంఠ స్వాముల ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లి మిట్ట లో అయ్యప్ప ఆలయ ప్రతిరూపం తో 18 మెట్లు ను అరటి బోధలతో తయారుచేసి, రకరకాల పుష్పాలతో అలంకరించి, ఆలయం ముందు భాగంలో ఓం కారం చిత్రికరించి కర్పూరంతో వెలిగించారు. దీంతో కొత్తపల్లి మిట్టలో అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. గ్రామం తో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప భక్తులు భక్తి పారవశ్యంతో స్వామివారి ఆలయం తమ ముందు ఉందా అన్నట్టు అనుభూతిని పొందారు. గురు స్వాములు పాడిన పాటలు అయ్యప్ప స్వామి పాటలు పూజ చేసిన తీరు ఆకట్టుకున్నాయి అనంతరం స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించి నాలుగు బస్సులతో శబరి యాత్రకు బయలుదేరారు.

## అండగుండాల గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర

**తడ, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం తడ మండలం అండగుండాల గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రతి ఇంటికి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరణ ప్రతినిధులకు అందించేందుకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల నష్టాలను వివరిం చారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి దీపా లక్ష్మి, ఉపా ధ్యాయులు రాఘవయ్య, సుజన్, ఉస్మాన్ భాష, మంజు భార్గవి, షణ్ముగం, వేణుగోపాల్, ఎస్ శ్రీనివాసులు,ఎన్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## వీధి శునకాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించండి

### - నగర పాలక సంస్థ కమీషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీధి శునకాల నియంత్రణ విషయంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చిత్తూరు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మార్గ నిర్దేశంలో.. ఎంహెచ్వో డా.పి.లోకేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని విద్యా సంస్థలు, హాస్పిటల్స్, స్పోర్ట్స్ కాంప్లె క్సులు, బస్ డిపోలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లో వీధి శునకాల ప్రవేశిం చకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వీధి శాఖలు రాకుండా, తగిన చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేయాలని, వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేప ట్టాలని, నోడల్ ఆఫీసర్లు నియమించి ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్య క్రమాన్ని పర్యవేక్షించాలని, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆసుపత్రుల్లో రేబిస్ వ్యాక్సిన్ రికార్డులను నిర్వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గడచిన మూడు రోజులుగా నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని విద్యా సంస్థలు, హాస్పి టల్స్, స్పోర్ట్స్ కాంప్లె క్సులు, బస్ డిపోలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ అధికారులకు నోటీసులు అందించారు. ఎనిమిది వారాల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇషాద్



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. దివ్యాంగుల సంఘం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షేక్.ఇషాద్ అన్నారు. వారు సోమవారం మండల కేంద్రం లోని పెద్దమసీదు వీధికి చెందిన కొత్తపేట జిందేశ, ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన షేక్ షర్మిల, మంగళంపేట అల్లాబక్షు లకు వికలాంగుల విభాగానికి సంబంధించి వారికి పెన్షన్ రావడంలేదని జిల్లా అధ్యక్షుడు షేక్.ఇషాద్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్ల రామచంద్ర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తామని వారికి పెన్షన్ వచ్చే పోరాడుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘం సభ్యులు షేక్ మహ్మద్ అలీ,అబ్దుల్ రెహమాన్, దిలీప్, జాఫర్, రెహమాన్, బావాజాన్, సయ్యద్ బాషా, షబీర్ తదితరులు పాల్గొన్నారు.


## పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### పి వి కే యన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన జ్యోతి




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్.** వ్యక్తిగత పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పి వి కే యన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన జ్యోతి తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక గిరింపేట నందు గల స్వయం ప్రతిపత్తి గల పివికేన్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీని చిత్తూరు పట్టణం సమీపంలోని గొడుగుమూరు, గిరింపేట ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి జీవన జ్యోతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ్మూర్తి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నక్క కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం ప్రభుత్వ విప్..



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పెద్ద దళితులకు చెందిన చిన్నక్క ఇల్లు గత పడిన వర్షాలకు ఇల్లు పడిపోవడంతో, ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు మరియు విప్ డాక్టర్ థామస్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50వేల రూపాయలు చెక్కును లబ్ధిదారులకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం సీఎం సహాయని కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నమలై, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ ఉపాధ్యక్షు లు రవికుమార్, మురళి, సోమశేఖర్, హేమంత్ రెడ్డి, రాజ్రా రాజేందర్ రెడ్డి , చంగల్ రాయులు, రాజా వాసుదేవ రెడ్డి, గ్రామస్తులు, ఎంపీడీవో చంద్రమౌళి , తాసిల్దార్ నాగరాజు, ఆర్ ఐ నరసింహులు, ఏ ఈ దినేష్ ఎస్ ఐ రమేష్ నాయక్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.